# 24

# ప్రకటన:

# మనము జయిస్తాం!

## పేరు

వాక్యంలోని తొలి మాటలనుండి ఈ రచన పేరు తీయబడింది: "యేసుక్రీస్తు ... ప్రత్యక్షత" లేక ప్రకటన. అనేక బైబిళ్లలో ఈ రచన పేరు "యోహాను యొక్క ప్రకటన," కాని అది నిజముగా యేసు ద్వారా యోహానుకు ప్రకటన.

## పూర్వ చరిత్ర

క్రొత్త నిబంధన యొక్క చివరి విభజన భాగమైన, "ప్రవచన" భాగంలో ఒకే ఒక పుస్తకం ఉంది: ప్రకటన గ్రంథము.

"ప్రకటనకు" గ్రీకు పదం *apokalupsis.* అపొకలిప్టిక్ సాహిత్యం ప్రత్యేకమైన సాహిత్యం. నిబంధనల మధ్య కాలంలో దైవ ప్రేరేపితములు కాని రచనల ఉదాహరణలు అనేకాలున్నాయి; కాని బైబిల్లో కొన్ని ఉదాహరణలు మాత్రమే ఉన్నాయి: యెహెజ్కేలులో భాగాలు, దానియేలులో చివరి అర్థ భాగం, జెకర్యాలో కొన్ని లేఖనాలు, ప్రకటన గ్రంథం. శ్రమ కాలంలో అపొకలిప్టిక్ సాహిత్యం ఉత్పన్నం అయ్యింది. అది గురుతుల భాషలో వ్రాయబడింది. (వర్తమానం ఎవరికి ఉద్దేశింపబడిందో వారికి సంకేత భాషలో "బయలు పరచబడింది," యితరులకు అది దాచబడింది.) ఆలాటి సాహిత్యం బాధింపబడినవారిని బలపరచడానికి భవిష్యత్తును (సాధారణమైన పదాల్లో) ముందుగా తెలియజేసింది.

ప్రకటన గ్రంథంలో నాలుగు రకాలైన గురుతులు ప్రాథమికంగా ఉపయోగించబడ్డాయి. (1) *పాత నిబంధన రెఫరెన్సులు.* ఈ గ్రంథాన్ని అర్థం చేసికొనడానికి పాత నిబంధన తెలిసియుండాలి. (2) *సంఖ్యలు.* ప్రాచీనులకు, కొన్ని సంఖ్యలు (అంకెలు) ప్రత్యేకమైన భావాలకు సూచనగా ఉండేయి. ఉదాహరణకు, "3" దేవత్వానికి, "4" మానవత్వానికి సూచనగా ఉండేయి. 3×4 ("12") వలె 3+4 ("7") పరిపూర్ణత లేక సంపూర్ణ సంఖ్యయై ఉంది. మరొక సంపూర్ణమైన సంఖ్య "10" లేక ఎన్ని 10ల రెట్లయినా. ప్రకటన గ్రంథంలోని అనేక సంఖ్యలు "3," "4," "10"లతో ఏదో ఒక విధంగా సంబంధం కలిగియున్నాయి. (3) *చారిత్రక రెఫరెన్సులు.* ఎక్కువ చారిత్రక రెఫరెన్సులు రోమా సామ్రాజ్యానికి చెందినవి. ఉదాహరణకు, "మహా బబులోను" (18వ అధ్యాయంలోని పట్టణాన్ని సూచిస్తుంది). అది "ఏడు పర్వతముల" మీద కూర్చుంది (17:9). ఇది రోమా పట్టణమునకు రెఫరెన్సు అన్నట్టుంది. (4) *మరెక్కడా కన్పించని ప్రత్యేకమైన గురుతులు.* ఇవి సందర్భపు వెలుగులో అర్థం చెప్పవలసినవై ఉన్నాయి. వీటిలో కొన్ని వాక్య భాగాలలో గుర్తించబడ్డాయి

(ఉదాహరణకు, "మహా ఘటసర్పము" ప్రకటన 12:9లో సాతాను).

దాని సాంకేతిక భాషనుబట్టి, ప్రకటన గ్రంథం వింతైన వ్యాఖ్యానాలకు గురి అయింది. వీటిలో కొన్ని కొంతవరకు హానిలేనివైయున్నాయి. "భవిషత్" భావాలకు సంబంధించిన (ప్రిమిల్లేనియలిజం) లాంటివి బైబిలు లేఖన భాగాలకు అసంబద్ధంగా ఉన్నాయి. తీవ్రమైన హింసలో ఉన్న క్రైస్తవులను ఆదరించడం దీని ప్రాథమిక ఉద్దేశమైయుంది. భవిషత్ నెరవేర్పు అప్రోచ్ (నేటి హెడ్‌లైన్స్‌కు అనుకూలంగా గ్రంథాన్ని "వ్యాఖ్యానించడం," గ్రంథంలో ఎక్కువ భాగం యింకా భవిష్యత్తులో నెరవేర్చబడుతుందనే భావన) సింహములకు ఎరగా వేయబడిన క్రైస్తవులకు ఎక్కువ ఆదరణ కలిగించదు.

గ్రంథాన్ని చదవడంలో, ప్రతి దృశ్యంలో ఉన్న "పెద్ద తలంపుల" కొరకు చూడు. వివరాలతో ఊగిసలాడకు. ఈ గ్రంథానికి ప్రాథమిక సందేశముంది: *ప్రస్తుతం విషయాలు చెడ్డగా కన్పించినా, నీవు దేవుని పక్షముగా నిలిచినట్టయితే, నీవు గెలుస్తావు, నీవు జయిస్తావు!*

ఈ గ్రంథపు రచయిత యోహాను అని తన్ను గుర్తింపు చేసికొన్నాడు (1:1, 4, 9). ఏజియన్ సముద్రపు తీరమున, నేడు టర్కీ అని పిలువబడుతున్న పత్మాసు ద్వీపంలో, పరవాసిగా చేయబడిన అపొస్తలుడైన యోహాన్నైయుండవచ్చు (1:9). అసలు ఈ పుస్తకాన్ని పొందినవారు "ఆసియాలోని ఏడు సంఘములు" (1:4). ఆసియా అనే రోమా సామ్రాజ్యపు రాష్ట్రంలో ఉన్న ఏడు నిజమైన స్థానిక సంఘాలు (ఇప్పుడు అది టర్కి యొక్క పశ్చిమ తీరమైయుంది). వ్రాయబడిన కాలం రోమా ప్రభుత్వంచేత సంఘం హింసింపబడుతుంది. అది నీరో ఏలుబడిలో గాని, డొమిషియన్ ఏలుబడిలో గాని అయ్యుండవచ్చు. నీరో కాలంలోని హింస ఎక్కువగా స్థానికమైనదైయుండినందున, అనేకమంది పండితులు డొమిషియన్ కాలంగా దీన్ని భావించ కోరతారు. తన పరిపాలనా కాలానికి అంతంలో యిది వ్రాయబడియుంటే, ఈ రచన యొక్క డేట్ క్రీ.శ. 94–96 ప్రాంతమైయుండాలి.

**అవుట్‌లైన్**

I. ఏడు స్తంభముల మధ్య: ఏడు సంఘాల మధ్య క్రీస్తు ఉన్నారు (1–3).

II. ఏడు ముద్రలు గల పుస్తకం: ప్రకటన (4–7).

III. ఏడు బూరలను ఊదుట: హెచ్చరిక (8–11).

IV. సంఘము యొక్క శత్రువులు పరిచయం చేయబడుట: ఎర్రని ఘటసర్పము మరియు రెండు మృగములు (12–14).

V. ఏడు ఉగ్రత పాత్రలు కుమ్మరింపబడుట: శిక్ష (15; 16).

VI. సంఘపు శత్రువులు లయపరచబడ్డారు: మహా బబులోనుతో చేరి – ఘటసర్పం తప్ప (17–19).

VII. ఘటసర్పం నశింపజేయబడుట, క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి (20-22).

**ప్రకటన గ్రంథమునుండి పాఠాలు**

ఒకానొక దినాన మనుష్యుల నొసటి మీద అపవాది ముద్ర వేయు "మృగము యొక్క సంఖ్య" (13:18) అక్షరార్థమైన సంఖ్య కాదు. "6" అంకె దాదాపుగా 7 (సంపూర్ణత) అయినందున ప్రాచీనులు దానిని మోసానికి ప్రాతినిధ్యమిచ్చే అంకెగా భావించేవారు (దాదాపుగా "7" అయినందున) మరియు ("7" కానందున) అది అపజయానికి సూచనయై ఉందంటారు. అనేక మందిని మోసగించి కడకు ఓడిపోయే క్రూరమృగాన్ని "666" సంఖ్య సూచిస్తుంది. చెడుగు తప్పక విజయం సాధించదు!

ప్రకటన 20లో "వెయ్యి సంవత్సరాలు" అక్షరార్థమైన కాలాన్ని సూచించదు. "1000" అనేది 10×10×10, అంటే "సంపూర్ణత" అధికం చేయబడింది. ఆయన పరలోకమునకు ఆరోహణమైనప్పుడు ఆరంభమై (అపొస్తలుల కార్యములు 2:33-36; 1 కొరింథీయులకు 15:25). పూర్ణమైన, లోపములేని సంపూర్తియైన క్రీస్తు పాలనను అది సూచిస్తుంది. దుష్టత్వము లోకాన్ని వశపరచుకున్నట్టు కన్పించవచ్చు, కాని క్రీస్తు దాన్ని తన స్వాధీనంలో ఉంచుకున్నారు. "మంచివారు జయిస్తారు"!

నేడు మనలను గూర్చి ఆలోచిస్తే చుట్టు, నిరాశ చెందడం సులభం. ఆలాటి అడ్డంకులను మనం ఎలా జయిస్తాం? మొదటి శతాబ్దములోని క్రైస్తవులు "జయింపనొల్లని" బలమైన రోమ తమ్మును చుట్టుముట్టియున్నట్టు చూచారు. క్రైస్తవ్యం ఎలా నిలిచి యుండగలదు? అది నిలిచియుంది. ప్రభువు యొక్క బలము ద్వారా, రోమా సామ్రాజ్యము పైన మహా ఘనమైన విజయాన్ని సాధించింది! మనకు అనుగ్రహింపబడిన వర్తమానమేమంటే, ప్రభువుతో ఉండు, నమ్మకంగా నిలువు, ఏదియేమైనాసరే (2:10). "ఈ గ్రంథం యొక్క చివరి అధ్యాయం చదివాను - మన పక్షం గెలుస్తుంది!" అని ఒక వ్యక్తి అన్నాడు.

---

## సమస్తాన్ని కలిగిన లవొదికయ సంఘము (ప్రకటన 3:14-22)

హియెరాపొలికి సమీపంలో ఎఫెసుకు 80 మైళ్లు తూర్పుగా (కొలొస్సయులకు 4:13) లవొదికయ శిథిలాలు విస్తారంగా ఉన్నాయి. పట్టణం త్రవ్వబడింది, పెద్దవైన ధనురాకారాల శిఖరాలు మరియు యితర కట్టడాలు రాతి నేలలోనుండి వెలుపలికి పొడుచుకొని వచ్చి పెద్ద సమాధుల రాళ్లుగా అహంకారము గల పట్టణానికి, సమస్తాన్ని కలిగియున్నానని గర్వించిన లవొదికయ స్థానిక సంఘానికి విషాదకరమైన గురుతులుగా నిలిచిపోయాయి.

ఈ పట్టణాన్ని గూర్చి మూడు సంగతులు తెలిసికోవాలి. మొదటిది, లవొదికయ ఆర్థిక కేంద్రం; ఆసియాలో ఆది మహా ధనిక పట్టణం. జనులు తమ ధనాన్నిబట్టియు, తమ

చాలిన స్థితినిబట్టియు గర్విష్ఠులైయుండేవారు. రెండవది, అది వైద్య కేంద్రం. నాటి ప్రపంచానికి ఎరిగిన గొప్ప వైద్యులు ఆ పట్టణంలో నివసించేవారు. వారు కన్నుల, చెవ్వుల వ్యాధులపై నిపుణులైయుండేవారు. మూడవది, వస్త్ర పరిశ్రమకు అది పేరుగాంచినది. నల్లని గొఱ్ఱెల ఉన్నతమైన ఉన్నినుండి ప్రత్యేకంగా వస్త్రాల తయారీ జరిగేది.

I. యేసు ఆరంభిస్తున్నారు (3:14).
   A. పౌలు ఎఫెసులో ఉన్న కాలంలో స్థానిక సంఘం లవొదికయలో ప్రారంభమై యుండవచ్చు (కొలొస్సయులకు 2:1; 4:15, 16).
   B. యేసును గూర్చిన వర్ణన.
      1. "ఆమేన్" అనువాడు. వ్యక్తి పేరుగా ఈ పదం వాడబడింది ఈ ఒక్కసారే. "నమ్మకమైన సత్య సాక్షి."
      2. "దేవుని సృష్టికి ఆదియునైనవాడు" (కొలొస్సయులకు 1:15–17). యేసు పరలోకమునుండి వచ్చినవారు. ఆయన్ను నమ్మికోవచ్చు.

II. యేసు ఖండిస్తున్నారు (3:15–17).
   A. ప్రకటన గ్రంథం చదువగా వినడానికి చేరిన స్థానిక సంఘ కూడిక స్థలంలో నీవు కూడ ఉన్నట్టు భావించు. ఫిలదెల్ఫియా శ్లాఘింపబడగా వారు విన్నారు. తప్పక వారి పొగడ్త గొప్పగా ఉంటుందనుకోవచ్చు. తరువాత 15–17 వచనాలు చదువగా విన్నారు! ఈ స్థానిక సంఘాన్ని గూర్చి మెచ్చుకోదగింది ఏదీ లేదు! (సార్దీసు) సంఘం కూడ ఏ మెప్పును సంఘంగా పొందలేదు, కాని అందులో నమ్మకస్థులు "కొందరున్నట్టు" చెప్పబడింది. అయితే ఈ ఉత్తరంలో మాత్రం మెప్పు ఎవరికే లేదు!
   B. దృక్పథములలో తారతమ్యం.
      1. లవొదికయ క్రైస్తవులను క్రీస్తు నులివెచ్చనివారని పిలుస్తున్నారు!
         ఎ. వారు వెచ్చగా లేరు, చల్లగా లేరు. వారు మానుకోలేదు, కాని బహు తక్కువైనవాటితో సంతుష్టి కలిగియున్నారు.
         బి. వెచ్చగానైనా, చల్లగానైనా ఉండమని ప్రభువు వారిని కోరారు. పూర్తిగా లోపలన్నా ఉండండి లేక పూర్తిగా వెలుపలైనా ఉండడని ఆయన కోరుతున్నారు. నులివెచ్చని క్రైస్తవులు విశ్వాసమును గూర్చి యథార్థంగా ఉండి విశ్వాసమును బ్రద్ధలు చేసికొన్నవారికంటె, యింకా ప్రభువునకు చెందినవారమని చెప్పుకొంటున్న నులివెచ్చని క్రైస్తవులు క్రీస్తు పనికి ఆటంకదారులుగా ఉంటారు.
         సి. "ఉమ్మివేయుట" (KJV) అనేది *emeo* అనే గ్రీకు పదంనుండి వచ్చింది, దానినుండి "emetic" అనేదాన్ని

పొందాం. వాంతి చేయించటానికి సాధారణంగా ఉపయోగించే నులివెచ్చని నీళ్లను emetic సూచిస్తుంది. (గమనిక: వేడి నీటి ఊటకు సమీపంలో ఉన్న హియెరాపొలి నేటికి గుర్తించబడింది.)

2. ఆత్మసంబంధంగా ధనవంతులైయున్నట్టు తమ్మును తాము చూచుకొని, తమకు ఏ కొదువలేనట్టు వారు భావించారు; ఇలాంటి భావన వారి ఆర్థిక పరిస్థితిని ప్రతిబింబింపజేస్తుంది. అయినా యేసు వారిని, "దౌర్భాగ్యుడవును దిక్కుమాలినవాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడవునైయున్నావని" వర్ణించారు.
   ఎ. మెప్పు పొందవలసిన జనులుగా ఉండుటకు బదులు, దీన దశకు చెందినవాటికి తమను పోల్చుకున్నారు.
   బి. భౌతిక ఐశ్వర్యానికి నడుమ, వారు ఆత్మసంబంధమైన "దరిద్రులుగా" ఉన్నారు. వైద్య కేంద్రంలో, "గుడ్డివారై" ఉన్నారు. వస్త్రాల కేంద్రంలో, "దిగంబరులై" ఉన్నారు.

III. యేసు సలహా యిస్తున్నారు (3:18, 19).
   A. వారికి కావలసింది (18 వ.):
      1. వారి దారిద్ర్యతకు: "పుటమువేయబడిన బంగారం" – అంటే, నిజమైన ధనం, పరలోకపు నిధి.
      2. వారి దిగంబరత్వానికి: "తెల్లని వస్త్రం" – వారు యేసుపై ఆనుకొనడం (7:14; 19:8).
      3. వారి గుడ్డితనం కొరకు: "కాటుక" – నిజముగా ఏది ప్రాముఖ్యమయిందో దానిపై సరియైన దృష్టి.
   B. యేసు వారిని ప్రేమిస్తున్నారు గనుక నిష్కపటంగా వారితో మాట్లాడారు (19 వ.).

IV. యేసు ముగిస్తున్నారు (3:20–22).
   A. ఈ కటువైన ఉత్తరంలో, యేసు బహు సున్నితమైన ఆహ్వానాన్ని యిచ్చారు (20 వ.); ఆయన వారు సంతృప్తిని గ్రహింపజేయాలని కోరుకున్నారు.
   B. ఏ ఉత్తరంలో లేని మహా గొప్ప వాగ్దానంతో యేసు ముగిస్తున్నారు (19 వ.). తాత్కాలికమైన లవొదికయుల ఘనతకంటె క్రీస్తుతో కూడ తన సింహాసనం మీద కూర్చుండడం అనేది మహా ఘనతతో కూడినదై ఉన్నది.

ముగింపు

ప్రభువునకు లోబడడానికి నీ గర్వం అడ్డు రాకుండునట్లు చూచుకో. నీవు స్వయం సమృద్ధిగలవాడవు కావు. నీకు ప్రభువు కావాలి. ఆయన వచ్చి నీ జీవితంలో నివసింపనిమ్ము.